# పొగమ్మారి

– జీడిగుంట నరసింహమూర్తి

"ఏంటో ఈ మధ్య మతిమరుపు ఎక్కువయిపోతోంది. నాన్నగారింకా ఈ సందు చివరక్కూడా వెళ్ళి ఉండరు. ఈ సిగరెట్టు ప్యాకెట్టు పరిగెత్తుకుంటూ వెళ్ళి ఇచ్చిరామ్మా!" అంటూ కొడుకుకి పురమాయించింది వేణి.

ఆఫీసు తాళాలు, పెన్నూ మనీ పర్సుతో పాటు సిగరెట్ ప్యాకెట్ కూడా పెట్టానా లేదా అని చెక్ చేసి చూడటం వేణి రోజూ తన డ్యూటీ క్రింద భావిస్తుంది. రాత్రి టీవీలో సినిమా చూసి పడుకునే సరికి పన్నెండయిపోయింది. 'సినిమా అంతా 'ఏడుపే. ఎంత 'ఏడుపును ఆపుకుందామనుకున్నా వెధవ సినిమా కళ్ళు వాచిపోయి ఒకటే తలపోటు. దాంతో పొద్దున్నే ఆలస్యంగా లేవడం, సిగరెట్ ప్యాకెట్ మర్చిపోవడం. తననితనే నిందించుకుంది. భర్త రఘు ఆఫీసులో వున్న ఆరేడు గంటలు అవకాశం దొరికినప్పుడల్లా 'ఏదో మూలకి పోయి సిగరెట్లు కాలుస్తూనే ఉంటాడు.

* * * *



సుబ్రమణ్యం గారి చేతిలో ఎప్పుడు చూసినా రెండు సిగరెట్ ప్యాకెట్లకు తక్కువ వుండవు. ఉంగరాల వేళ్ళ మధ్యలో ఆ ప్యాకెట్లు ఎంతో అందంగా ఇముడుతాయి. ఖాళీ దొరికినప్పుడల్లా చతుర్ముఖ పారాయణం ఆయన హాబీ. ఆ సమయంలో నాలుగు వైపుల నుండి వచ్చే దట్టమైన పొగల మధ్య వాళ్ళ పేకాట జోరుగా జరిగిపోతూ ఉంటుంది. ప్రక్కనే ఉన్న యాష్ ట్రేకి కడుపుబ్బిపోయి కోపంతో అప్పుడప్పుడూ భగ్గుమని మండుతూ ఉంటుంది. ఆదివారం వచ్చిందంటే తలంట్ల కోసం ధొడ్లో నర్సిగ్గా మండని కట్టెల పొగతో బాటు ముందు గదిలో పొగలు కూడా బాగా వంటబట్టాయి ఆయనగారి ఇల్లాలికి. ముక్కులు ఎగపీల్చుకుంటూ వాటిని భరిస్తూ మధ్య మధ్య వేడి,వేడి కాఫీలు అందించటం ఆ మహా ఇల్లాలికి మామూలే. భర్తంటే ఆవిడకు అమితమైన ప్రేమ, భయం కూడాను. ఐదు నిమిషాలకో సిగరెట్టు ఊదేసే అతనంటే కొద్దిగా కూడా కోపం లేదు. కావల్సినంత డబ్బు పడేస్తున్నాడు. నగా నట్రాకి కొరతలేదు.

* * *


కుమార్ పెద్ద రచయిత. అతని మెదడులోని ఆలోచనలన్న అక్షర రూపంలోకి రావాలంటే వేళ్ళ మధ్య సిగరెట్టు ఉండాల్సిందే 'పేరుకి పేరు, డబ్బుకి డబ్బు వస్తోంది. అతని భార్య వసుధకు మహిళా మండలిలో మంచి పేరు. ఒక పెద్ద రచయిత భార్యగా గౌరవం ఉంది. ఆ రచయితగారు రాత్రి పన్నెండు గంటల వరకు సిగరెట్లు తగలేస్తూ కాయితాలు నలువు చేస్తూ ఉంటే అతనికెదురుగా ఆమె కూర్చుని ఫెయిర్ చేసి పెడ్తూంటుంది. అతని పొగకు ఆమెప్పుడో అలవాటు పడిపోయింది. ఆమెకు కన్పించేది భర్త రచనలూ, పోస్టుమాన్ అందించే పారితోషికాలూనూ.

* * *

రాధికకు కొత్తగా పెళ్ళయింది. భర్త ఒక పెద్ద ఇంటర్నేషనల్ కంపెనీలో మార్కెటింగ్ డైరెక్టర్. ఆ వీధిలో వున్న ఆధునాతనమైన భవనం వాళ్ళదే. అతను హైద్రాబాదులో ఉద్యోగం చేస్తూ వారానికొకసారి వస్తూ వెడుతూ వుంటాడు. సిగరెట్టూ, మందూ అతని ప్రాణం. పెళ్ళయిన వెంటనే రాధిక అతడ్ని ఎన్నో కోరికలు కోరింది. అందులో అతడిని సిగరెట్టూ, మందు మానమన్నట్టు ఎక్కడా లేదు.

* * *

రాజారావుగారు గుంటూరు జిల్లాలో 'ఏభై ఎకరాల పొగాకు పంట వేసి తన నల్గురి కూతుళ్ళకు బంగారం లాంటి సంబంధాలు తెచ్చి ఒక్కొక్కరికీ అయిదేసి ఎకరాలు బహుమానంగా ఇచ్చేశాడు. ఆ వీధిలో ఉన్న పెద్ద బంగ్లా ఆయన గారి ఒక కూతురిది. ఆ ప్రక్కనే వారికి పెద్ద పొగాకు




గోడౌన్ ఉంది. ఆ సందులోనే లారీలు లైన్ కట్టి ఉంటాయి. ఆ గోడౌన్ నుంచే ఇతర రాష్ట్రాలక్కూడా పొగాకు ఎగుమతి జరిగిపోతూ ఉంటుంది.

* * *

రమేష్ ఆ ఊళ్ళో బాగా నడుస్తున్న స్కూల్లో లెక్కల టీచర్. స్కూల్లోని పిల్లల ద్వారా ఆ ఊళ్ళోని అన్ని కుటుంబాలతో అతనికి సన్నిహిత సంబంధం ఉంది. అతనికి పెళ్ళి కాలేదు. ఇంట్లో ఉండుకోవడమే కాని హోటళ్ళలో తిని ఎరుగడు. స్కూల్ అయిపోగానే తిన్నగా ఇంటికొచ్చేసి ఏవో పుస్తకాలు చదువుకోవడమో, వ్రాసుకోవడమో చేస్తుంటాడు. ఎందుకోగాని నెల రోజుల్నుంచి విపరీతంగా దగ్గు పట్టి వదలటం లేదు. మిగతా టీచర్ల బలవంతం వల్ల హాస్పిటల్‌కెళ్ళి చూపించుకున్నాడు. డాక్టర్లు పరీక్ష చేసి "మీకు లంగ్స్ టీబీ వచ్చింది వెంటనే సిగరెట్లు మానేయండి" అంటూ సెలవిచ్చారు.

రమేష్ తీవ్ర విభ్రాంతికి లోనయ్యాడు. తనకు ధూమపానం కాదుగదా కనీసం దుమ్ము పానం కూడా చేసి ఎరుగడు. వేరే చెడు అలవాట్లేమీ లేవు. అదే విషయం డాక్టర్లతో అన్నాడు. "నీ అలవాట్లేవో ఎక్స్‌రే చూపిస్తుందిలే బాబూ!" అంటూ తొమ్మిది నెలల కోర్స్ మొదలుబెట్టమన్నారు. వాళ్ళు. ఎలా తెల్సిందో ఆ ఊళ్ళో చాలామందికి తెల్సింది రమేష్ సంగతి. చాలామంది పిల్లలు వేరే స్కూల్లోకి మారారు. తనకు టీబీ వచ్చిందని తెలిసి పిల్లల్నయితే వేరే స్కూళ్ళలో చేర్పించారు కాని, వేరే భర్త జేబులు సిగరెట్ ప్యాకెట్ పెట్టటం మర్చిపోవటం లేదు. సుబ్రమణ్యంగారి సిగరెట్లు ఇంకా ఎన్నో రెట్లు పెరిగాయి. రచయితగారి అయిడియాలకు ఆయుధాలుగా అతని బ్రాండ్ సిగరెట్లు రచయితగా అతని 'బ్రాండ్'ను నిలబెడుతూనే ఉన్నాయి. మార్కెటింగ్ డైరెక్టర్‌గారి జోరు సాగుతూనే ఉంది. పొగాకు గోడౌన్ మరిచి లారీలు మునుపుకన్నా ఎక్కువగానే 'బుక్' అవుతున్నాయి. రమేష్‌కు ఎంత తల్లబద్దలు కొట్టుకున్నా ఒక విషయం అర్థం కావడం లేదు. ప్రభుత్వం సిగరెట్లు త్రాగటం హానికరం అంటున్నా, కేన్సర్ రోగులతో, క్షయ రోగులతో హాస్పిటళ్ళు కిక్కిరిసి పోతున్నా ప్రజలు నిర్లక్ష్యంగా ఆదువు తప్పితాల్చేస్తున్నారు పొగాకు పంటలు విపరీతంగా పండుతున్నాయి. కోట్లలో బిజినెస్ జరిగిపోతోంది. రోమ్ నగరం తగలబడిపోతూంటే నీరో చక్రవర్తి తన్మయత్వంగా ఫిడేల్ వాయించుకుంటున్నట్టు ప్రభుత్వం సంసారాలు తగలబడి పోతూంటే తమషాలు చూస్తూ ఖజానాలు నింపుకుంటోంది. భర్తలను ఆదుపులో పెట్టాల్సిన భార్యలు అదేమంత పెద్ద విషయం కాదన్నట్టుగా ఉంటున్నారు. "దైవమిజానికి చిహ్నం ఎప్పుడూ నోట్లో సిగరెట్టు ఉండటం" అని ఒక పనికిమాలిన వాడన్నాడని కొందరు ఆచరిస్తుంటారు. పొగ తాగేవాడి కన్నా, వారు వదులుతున్న పొగ పీల్చే ప్రక్కనున్న వారికి కలిగే ప్రమాదం ఎన్నో రెట్లు ఎక్కువ అంటూ డాక్టర్లు, మేధావులు సెలవివ్వడంతో, తన లాంటి సామాన్యునికి, ఏమాత్రం దురలవాట్లు లేనివాడిక్కూడా టీబీలు, ఇతర రోగాలు రావటం చూస్తుంటే, సిగరెట్లు తాగడం వల్లే టీబీ, కేన్సర్లు వస్తాయన్నది పూర్తిగా నిజం కాదేమో అన్న సందేహం ప్రజల్లో కలిగే అవకాశం ఉంది. అందుకే ఇంకా విచ్చలవిడిగా ధూమపాన ప్రియులు ధూమ పిశాచి కోరల్లో చిక్కుంటున్నారు. ప్రమాదాన్ని ప్రమోదంగా భావిస్తున్నారు. ఎనభై ఏళ్ళు పైబడిన వారి పెదాల మీద కూడా సిగరెట్లు పహారా చేస్తూంటే "ఇన్నేళ్ళు బ్రతకటానికి సిగరెట్లేమీ అడ్డుపడలేదు" అని ఎవరైనా భావిస్తున్నప్పుడు అది నిజం కాదు అన్న బలమైన తీర్పు చెప్పగలిగినవాడు ఈ 'పొగమ్మారి' ఎప్పుడో అంతమయి ఉండేది.

తన ఆలోచనలకు తనే నవ్వుకుంటూ 'ఇప్పటికి ఒక నెల గడిచింది. ఇంకా ఎనిమిది నెలలు వాడాలి' అనుకున్నాడు రమేష్, తనకెందుకొచ్చిందో తెలియని జబ్బు గురించి ఇంకా అర్థంకాని స్థితిలో

